# సిటీ బస్ - మాజీ యువకుడు

వయస్సు యెంత దూరమైనా యేక బిగువున నడచిన ఘటమే. కాని రిక్షాలు, సిటీబస్సులు అందుబాటులో వుండేసరికి కాళ్ళు మేం నడవంరా అంటూ సహాయ నిరాకరణ సాగించాయి నాజూకు తెగబలిసి. ఇంటర్ స్కూలుస్పోర్ట్సులో మైలు రేస్ లో పేరుతోపాటు బంగారు పతకం సంపాదించి పెట్టిన ఆ కాళ్ళే నేడు సిటీబస్ హారన్ వినగానే స్వతంత్రం ప్రకటించి మిగతా కళేబరాన్ని మోయము అని నోటీసు లేకుండా స్ట్రైక్ చేశాయి. ఆనంద మోహన్ క్రమశిక్షణా రాహిత్యం సహించని వాడే, అయినా కాలానికి లొంగి రాజీపడి బస్ వరకు చేర్చమని బ్రతిమాలి, రెండు చేతుల్లో భద్రాచలం సంచులు, చంకన గొడుగుతో రన్నింగు మొదలెట్టాడు. మనిషి పరుగెత్తుకు రావటం చూస్తూ కూడా క్లీనర్ రైట్ చెప్పాడు. హోల్డాన్ హోల్డాన్ అంటూ ఆర్తనాదం చేస్తూ ఆనందం పరుగిడుతుంటే ఆ క్లీనర్ కుర్రాడు ఆపించటం, చేరువలోకి వచ్చేసరికి మళ్ళా స్టార్టు చేయించటం, యీ విధంగా అతగాడు అధిక మాసాలతో అరవై నిండిన ఆసామీతో సరసాలాడి యెట్టకేలకు ఎక్కటానికి అవకాశం కలుగజేశాడు. ఫుట్ బోర్డు మీద వ్రేలాడటాన్కి వీల్లేదని కండక్టర్ సాబ్ గదమాయించాడు. 'ఇప్పటికే ఆఫీసు టైం దాటింది' శవపంచాయితీ, మరీ ఆలస్యం జరిగితే వుద్యోగం వూడుతుంది, అని ఒక ప్యాసింజరు ముతక హాస్యం విసిరాడు. ఆనందం వెళ్ళి క్రిక్కిరిసివున్న జనంలోకి జొరబడి నిలబడ్డాడు. ముందుకు తిరగాలి అని క్లీనర్గారు ఆజ్ఞ జారీ చేశాడు. అందరూ సదరు ఆర్డరు శిరసావహించి మూడంగుళాలు ముందుకు జరిగారు. 'ఇక్కడ పెరుగు తట్టలు, టొమాటో గంపలూ వున్నాయి. వెనక్కు పోండయ్యా' అంటూ శ్రీ కండక్టరు కోప్పడ్డాడు. పై అధికారి చిన్నప్పుడు ఒక డ్రిల్లుక్లాసు యెగ్గొట్టి నందుక్క పెనాల్టీతోసహా పాపఫలం అనుభవించారు. పాటించి ఆరంగుళాలు

**పుచ్చా పూర్ణానందం**

రిటైర్ చేశారు. పై అధికారి హుకుం సెంటర్ రాగానే కొంత రద్దీ తగ్గింది. "కూర్చోండి తాతగారూ" అంటూ, స్త్రీలకు ప్రత్యేకించిన సీట్లలో చిరంజీవి క్లీనర్ చోటు చూపించాడు. "కూర్చోండి" వరకూ బాగానే వుంది. ఈ "తాతగారూ" యెవరు తగిలించమని అఘోరించారు! ఆనందాన్కి మనస్సు చివుక్కుమంది, హృదయం కలుక్కుమంది. కాని యెంచేతనో తన నిరసన వెళ్ళడించలేక సంశయించాడు. ఇంతలో ఆ టూసీటర్‌లోవున్న కుమారిని కండక్టరు సంబోధిస్తూ, "ఫర్వాలేదులే, పెద్దవారుగా, అమ్మా" అంటూ క్లీనర్ ప్రతిపాదనను వుపపాదించాడు. "డోంట్ వర్రీ. తాతగారూ, లక్షణంగా కూర్చోండి" అంటూ మర్యాద పదాల్లోనే పుండుమీద కారంజల్లింది. సాటి ప్యాసింజర్లు సంబంధంలేని విషయంలో జోక్యం కల్పించుకుని కూర్చున్నదాకా వూపిరి సలపనివ్వలేదు. తాత పదం కానరాకుండా లోన రంపపు కోత సాగింది.

నలువైపులా కారు బ్రాండ్ సిగరెట్లు ముట్టించారు. సరిపడని కొందరు ముక్కు మూసుకొని ప్రాణాయామం తర్ఫీదు పొందారు. ఒక అబల వమనం చేసికొంది. ప్రయాణీకుల్లో మెజారిటీ ధూమపానీయులు కావటంతో, "కక్కుకు కారణం పొగకాదు, కారు ప్రయాణం కొందర్కి పడదు" అని తీర్పు చెప్పారు. అధిక ధరలు, ఆహారం కల్తీలు, పార్టీ ఫిరాయింపులు వగైరాలన్నీ చర్చింపబడుతున్నాయి. కండక్టరు మంచి చమత్కారి. వాదన్లు తీవ్రరూపం దాల్చినప్పుడల్లా తను కల్పించుకొని సరసోక్తులతో చల్లార్చేవాడు. ఒక పసితల్లి కవల పిల్లల్ని ఆడించలేక అవస్థపడుతుంటే, వొకపిల్లను తీసికొని జోలపాట పాడాడు. ఒక స్త్రీ దారి తొలక్కపోతే, మగడిమీద అలిగి వచ్చావా, అత్తతో తగాదా వేసుకువచ్చావా అని ఛలోక్తి విసిరాడు. ఓ రిక్షావాడు దారివ్వకపోతే, "డబ్బులు కావాలా, ఎంతో కోరుకో" మన్నాడు. ఒక ప్యాసెంజరు యెడమతొడ, ప్రక్క ప్యాసెంజరు కుడితొడ జత చేసి ఓ కింగ్‌కాంగ్ ఆ సీటుమీద అమాంతంగా కూలబడితే నిండు ప్రాణాలు రెండు గిలగిలలాడగా, భరించాలి, గమ్యం చేరబోతున్నారుగా. 'ప్రసవ వేదనలేందే శిశుప్రాప్తి లేదు' అని తత్వమందించాడు. ప్రక్క ప్రక్కగా నడుస్తున్న వో వృద్ధ స్త్రీని క్లీనరు 'అవ్వగారూ, యెక్కుతారా' అంటే, "కోర్టు పనిమీద తొందరగా వెళ్ళాల్సివుంది. నడిస్తేనే సకాలంలో హాజరు కాగలన"ంటూ సాగి వెళ్ళిపోయింది.

ఇంతలో వద్దెవుప్పరి మహిళలు డజను మంది ప్రవేశించారు. పివప్రీ

గుడ్ మానర్సు లెమ్మని ఆదేశించి నందున ఆనందయ్యలేచి, తిరిగి డ్రిల్లు క్లాసులో నిలబడ్డాడు. త్వరలోనే తన స్టేషను వచ్చింది. డోరుకు అడ్డంగా తట్టలు, బుట్టలు పేర్చి వున్నందున హైజంపు, లాంగుజంపు చేయాల్సి వచ్చింది. ఆ కంగారులో కొందర్ని గొడుగుతో పొడవక తప్పింది కాదు; కొందరి కాళ్లు త్రొక్కి మాటలు పడ వల్సి వచ్చింది. సొంతం ఆగనీయండి తాతగారూ, అని కంగారు పడిపోయి యీ వయసులో గెంతటమేమిటి అని మరోరు, సంచులు మేం అందించే వాళ్ళంగా, విడి మనిషి అయితే తేలిగ్గా దిగేపనిగా తాతగారు అని మూడో పెద్దమనిషి.

"అరునే నాటి పరాభవాగ్ని...?"

ఆహా ప్రతివాడూ తాతా తాతా తాతా! తను తాతా? వకసారం అరవైనిండ లేదే, తొంభయ్యోపడిలో చర్చిల్ ప్రధానమంత్రిత్వం, ఆంధ్రకేసరి ముఖ్య మంత్రిత్వం నిర్వహించలా? ఏమో దేవుడు చాలా మేలుచేస్తే, కాలంకలసి వస్తే తను యే కాలానికి యేరాజ్యం యేలనున్నాడో, అంచేత వేష భాషల్లో, ఆహార పానీయాల్లో విప్లవాత్మకమైన మార్పు చెందాలని కృతనిశ్చయుడైనాడు. కొత్త బూటు కొన్నాడు. త్రిడీబ్యా వొకటిన్నర అంగుళం అమాంతంగా యెత్తు యెది గాడు. కాని కొత్త చెప్పుకరచి పది రోజులపాటు కాలు యెత్తెత్తి నడ వాల్సిన అవసరం పట్టుకుంది. బన్నీ, షర్టు, వెస్టుకోటు, పైనికోటు, అక్టులు, అతుకులు, వీటితో కొంతమాయవొళ్లు చిరుతిళ్ళు తెగతిని అవి హరించటానికి స్వర్ణక్ర వ్యాధి అగ్నిదండి మాత్రలు వాడాడు. మళ్లీ విటమిన్ టాబ్లెట్సు మణుకుల్లో తిన్నాడు. టెరిన్ గాబర్డీన్ సూట్సు కుట్టించాడు. డెంటల్ సెట్టు కొత్తది అమర్చుకున్నాడు. ఆరు నెలలు గడిచింది. ఆయన వాళ్ళ ట్లో పెళ్ళికి వెళ్ళాడు.

ఇదివరలో తనుకూడా వుదయాన్నే క్షవరం చేసేను ముందెట్టుక్కూచున్నాడు. పెళ్ళికొడుకు తండ్రి, 'నిత్య స్వరక గొరుగుళ్ళ కుర్రకారుకు కాని ముసలితాతల కెందుకోయి పోకు' అని వడసలాడాడు. ఊడిపోగా మిగిలిన వెండి వెంట్రుకలకు రంగేసి చెవల దగ్గర కొన్ని పరకలు అన్నీ కలిపి మెరుస్తున్న చలిమిడి ముద్దలాంటి నడిమాడుపై పొమేడ్ వగైరాలతో అంటించి కాస్త హుందా నటిస్తుంటే వరసైన మూక షాన్ తెచ్చి సమీపాన పెట్టిఆపరకల్ని లేపటంబండారం బయట పడటం, భోజనాలకి మరీ ప్రొద్దు పోతుందేమో, యీ యెండల్లో ముసలీ ముతకా అందాకా వుండటం కష్టం. 'మీరు కూడా పిల్లల పంక్తిలో పెండ్రాడి రెండు మెతుకులు తిన రాదూ' అంటూ అర్ధాంగి యెన్నడూ లేని శ్రద్ధతో విడిదంతా వినబడేట్టు అరవటం, మేనల్లుళ్ళ పిల్లల్ని పెళ్ళి పందిట్లో మామా అని పిల్వండిరా అని తలకొక పది పైసలు లంచమిస్తే, ఆ తప్పుడు సన్నాసులు సుముహూర్తం వేళ తన్నుకులాడి అంతమందిలో

'చూడు తాతయ్యా సీనాలు కొట్టాడు' 'సరిసిమాయే ముందు నన్ను తన్నాడు తాతయ్యా' అని బిగ్గరగా ఫిర్యాదులు. ఆ నాల్గుఘడియలు మామా అని పిలిస్తే తన పరువు దక్కేదా, శుభ ముహూర్తం కాగానే వధూవరులను తీసికొచ్చి 'ముసళ్ళు యీ కల్యాణానికి విచ్చేయటం ముదావహం అది దంపతులు, పార్వతీ పరమేశ్వరులు-అక్షతలు వేయండి మీరూ, బామ్మగారూను' అని అంటుంటే కళ్ళు తిరిగిపోయినై ఆనందయ్యకు... పైగా ముగ్గుబుట్టలే తలతో ప్రక్కనే భార్యామణి ప్రత్యక్షం.తనకే మోయావ్వనంతిరగబెట్టింది; సరసన ముసలి పెళ్లామేమిటి!

విడిదిలో దిక్కుమాలిన గ్రామఫోను రికార్డులు కొంటెతనంగా పెట్టటం. తాతలనాటి క్షేత్రములు ———సుంత విద్యాతిశయంబు తాతనెడి—మీసాల్కి రంగు వేసినానే, ముసలివాసన కత్తరు పూసినానే; యేమిటి వీళ్ళ బొంద. తను నవజవాన్‌లాగావుంటే వీళ్ళ కళ్ళు సహించవా? మిఠాయికిళ్ళీ నములుతుంటే పెట్టుడు పళ్లయినా, బాగానే పనిచేస్తున్నవే అని ఒకరు, కట్టించిన పెట్టుయినా నాచురల్‌గా అగుపడటాన్కి నేర్పుగా వాటిపై అక్కడక్కడ చిల్లులు, గుంటలు కొట్టించావే అని మరోరు, మీసాల్కి జిడి రంగు యెండుక్కు వేళా, ఫ్రెండు పడ్తుందే. అని యింకోరు వరసలు. అందరూ మాటినీకి బయలుదేరుతుంటే తను కూడా సినిమాకు సిద్ధమైతే 'అది లవ్ స్టోరీలే మీరుండిపోండి, అంతగా అయితే రేపుభక్తవిజయాన్కి వెళ్లుదురు; బోలెడుసామాన్లు చెల్లా చెదురుగా వున్నాయి, పెద్ద దిక్కువుంటే కాపలా" అంటూ, దెబ్బమీద పరాభవం వడ్డించి వాళ్ళు వెళ్ళారు.

ఆనందయ్య క్రోధం మిన్ను ముట్టింది. వాళ్ళటు పోగానే తన దార్ని తను విడిది గాలికి వదిలేసి సిటీబస్ కాచ్ చేశాడు. కండక్టరు క్లీనర్లు గుర్తించి వాళ్ళల్లో వాళ్ళు వికటంగా నవ్వుకోటం, సినిమా హాలు దగ్గర ఆనందయ్య దిగ్గానే 'ఒరేయి, మాజీ యువకుడురో' అంటూ వెర్రిగా నవ్వేశారు ఆ యిద్దరూ.


ఫోన్ : 4843

మీ వ్యాపారాభివృద్ధికి జయశ్రీ
ఉత్తమ సాధనం

నేడే మీ ప్రకటన పంపండి

ప్రకటన రేట్లు

| | |
|---|---|
| ఓపినింగ్ పేజీ | 125-00 |
| 1 పేజీ | 100-00 |
| 1/2 పేజీ | 60-00 |

ఇతర వివరాలకు :
అడ్వర్టైజుమెంటు మేనేజర్
జయశ్రీ
సచిత్ర మాసపత్రిక
విజయవాడ-2.